## క్లుప్తంగా

### ఆరు గ్యారంటీలతో అభివృద్ధి



కాంగ్రెస్‌లో చేరిన ముప్పిరెడ్డిపల్లి బీఆర్‌ఎస్ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): ఆరు గ్యారంటీలతో అభివృద్ధి అని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. మండలంలోని బీఆర్‌ఎస్ కీలక నాయకులు గురువారం తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో సీనియర్ నాయకులు వడ్ల రమేశ్‌చారి, మహిపాల్‌రెడ్డి, మస్తాన్, ముప్పిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదు సత్యనారాయణ, రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు సింగి చంద్రశేఖర్‌రెడ్డి తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాళ్లకల్ మాజీ వార్డు సభ్యులు బంటు శ్రీశైలం, నాయకులు పార్టీలో చేరారు.

### రఘునందన్‌రావును గెలిపించండి



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధి కూలీలకు బీజేపీ పథకాలు వివరిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును ఓటు వేసి గెలిపించండి అంటూ బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, తదితర నాయకులు ప్రచారం చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు చేసుకుంటున్న కూలీల వద్దకు వెళ్లి, బీజేపీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. బీజేపీ చేసిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### ఉచితంగా కంప్యూటర్ శిక్షణ

నర్సాపూర్: తమ కాలేజీలో రెండు రోజుల పాటు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నామని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె తెలిపారు. ఈనెల 17, 18 తేదీల్లో తమ కాలేజీలో వయో పరిమితి లేకుండా ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేరును 94916 14352, 97031 52000 నంబర్లలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులకు భోజన వసతి ఉంటుందని, శిక్షణ అనంతరం ప్రశంసాపత్రం అందచేస్తామని వివరించారు.

### బ్యాగు అందజేత

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి మెదక్ హెడ్‌క్వార్టర్‌లో ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. బుధవారం ఆయన మెదక్‌కు వెళ్తుండగా మిన్‌పూర్ వద్ద రోడ్డుపై ఓ బ్యాగు కనిపించింది. అందులో దుస్తులతో పాటు పర్సు కనిపించింది. పర్సులో రూ.2400 డబ్బు, ఆధార్ కార్డు, ఇతర డాక్యుమెంట్లు ఉన్నాయి. ఆధార్ కార్డు ద్వారా ఆ అమ్మాయి టేక్మాల్ మండలం తంపులూర్ గ్రామానికి చెందిన భవానిగా గుర్తించి, తనకు తోటి ఉద్యోగులతో ఆ అమ్మాయికి బ్యాగు అందించారు.

### కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న పార్టీ ఇన్‌చార్జి రాజిరెడ్డి

కొల్చారం(నర్సాపూర్): బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. గురువారం తుక్కాపూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం, ఉప సర్పంచ్ అంజయ్య, చిన్నఘనాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, పైతర గ్రామానికి చెందిన 15 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరికి నర్సాపూర్ పార్టీ ఇన్‌చార్జి రాజిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు సుహాసినిరెడ్డి, పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్‌లో గురువారం కాంగ్రెస్ నిర్వహించిన రాహుల్ గాంధీ సభకు మండలం నుంచి ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రంగంపేట పార్టీ గ్రామాధ్యక్షుడు కృష్ణ, తుక్కాపూర్ గ్రామాధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ సభకు తరలి వెళ్లారు.

# ధాన్యం కొనేదేప్పుడో?

- రోడ్లపైనే ధాన్యం నిల్వలు
- వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతున్న వైనం
- ఉపాధి పనులతో హమాలీల కొరత



కాయిదంపల్లిలో రోడ్డుపైనే వరి ధాన్యం నిల్వలు

అల్లాదుర్గం(మెదక్): హమాలీల కొరతతో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు దాటింది. రోడ్లపై ఉన్న వరి ధాన్యం నిల్వలు వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతున్నాయి. దీంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. కూలీలు దొరకడం లేదని అధికారులు, సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు ఉపాధిహామీ పనులు జరుగుతుండటంతో కూలీలు పనులకు వెళ్లడంతో కూలీలు దొరకడం లేదు ఇది అల్లాదుర్గం మండలంలోని వరి ధాన్యం కొనుగోళ్ల దుస్థితి. అల్లాదుర్గం మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. రైతులకు ఇబ్బంది లేకుండా వెంటనే ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని నెల రోజుల ముందు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. మండల పరిధిలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, అప్పాజీపల్లి, రెడ్డిపల్లి, అల్లాదుర్గం, కాయిదంపల్లి, రాంపూర్, సీతానగర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతులు ధాన్యం కేంద్రాలకు తెచ్చి అక్కడ ఆరబెట్టుతున్న తూకం మాత్రం చేయడం లేదని రైతులు చెప్పారు. 15 రోజులుగా ధాన్యం కేంద్రాల వద్ద ఉన్న అధికారులు ఆటువైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. బుధవారం రాత్రి భారీ వర్షం కురవడంతో కేంద్రాల వద్ద, రోడ్లపై నిల్వలు చేసి ధాన్యం కొంత మేర తడిసింది. వర్ష సూచనపై వాతావరణ శాఖ అధికారులు ముందే హెచ్చరిస్తున్నా.. అధికారులు మాత్రం ధాన్యం కొనేందుకు ముందు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బీహార్ కూలీలే దిక్కు..**

ధాన్యం కొనుగోళ్లు బీహార్ కూలీలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నేలకొంది. గ్రామాల్లో కూలీలు ఉన్న కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసేందుకు కూలీలు రాక పోవడంతో, బీహార్ ప్రాంతానికి చెందిన కూలీలను తీసుకొచ్చి కేంద్రాలను నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీహార్ కూలీలను రప్పించేందుకు అధికారుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో ధాన్యం కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు సహితం జోరుగా సాగుతుండటంతో కొనుగోలు కేంద్రాలకు కూలీలు రావడం లేదని తెలుస్తుంది. ఉదయం పనులకు వెళ్లి తొందరగానే పని చేసుకొని కూలీలు ఇళ్లకు చేరుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మండుటెండలో పనులు చేసేందుకు స్థానిక కూలీలు ముందు రావడం లేదు. అధికారులు స్పందించి ధాన్యం వర్షానికి తడిసి మొలకెత్తక ముందే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



వర్షం పడటంతో వరి కుప్పల కవర్‌పై నిలిచిన వర్షపు నీరు

## ప్రతీ గింజ కొనుగోలు చేస్తాం



అజ్జమర్రిలో ధాన్యం కేంద్రం వద్ద లోడింగ్ పరిశీలిస్తున్న ఏఈఓ భూపాల్

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు పండించిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని ఏఈఓ భూపాల్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ముఖ్యంగా మరో రెండు రోజులు వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపిందని, రైతులు ఆరబోసుకున్న ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు కప్పి, ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది నర్సింలు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు బాలరాజు, విజయ్, మల్లేశ్, రమేశ్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు



చిన్నశంకరంపేటలో ఇంటింటి ప్రచారంలో ఓట్లు అడుగుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి



తూప్రాన్: కూరగాయాల మార్కెట్లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి మోసపోకుండా మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు బీఆర్‌ఎస్‌కు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధవిరాజు, కుమార్‌గౌడ్, లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, చంద్రం, వెంకట్ ఉన్నారు.

హవేళిఘణాపూర్(మెదక్): బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి మండల కేంద్రమైన హవేళిఘణాపూర్, ముత్తాయికోట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సాయిలు, రాంచంద్రారెడ్డి, వార్డు సభ్యులు ఉన్నారు.

**బీఆర్‌ఎస్ అభ్యర్థినే గెలిపించాలి**

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు రజనీకాంత్, కిష్టయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

**పట్టణంలో..**

తూప్రాన్: బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాచారం దేవాస్థానం మాజీ డైరెక్టర్ చంద్రరెడ్డి, మైనార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు బురాన్, మండలాధ్యక్షుడు హైమాద్, రమేశ్, బాలరాంరెడ్డి, వెంకటేశ్, షబీర్, షాకీల్, ఫారూఖ్ పాల్గొన్నారు.

## రఘునందన్‌రావును గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): ప్రజాగొంతుక మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని బీజేపీ మండలాధ్యక్షుడు నరేందర్‌చారి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రధానిగా మోదీ ఉండాలని, ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గురువారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోదీతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు నమ్ముతున్నారని, బీజేపీకే తమ ఓటు అంటున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మల్లేశ్ గోపాల్, శంకర్, కృష్ణ, రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.

## సంక్షిప్త వార్తలు

**◆ రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడి మృతి**

రామాయంపేట(మెదక్): పట్టణ శివారులో జాతీయ రహదారిపై మల్లన్న గుడి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని 28 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. కాలినడకన వెళ్తున్న సదరు వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. దీనితో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

**◆ రాహుల్‌గాంధీ సభకు తరలిన నాయకులు**

మనోహరాబాద్(తూప్రాన్): నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన రాహుల్‌గాంధీ బహిరంగ సభకు మండల నాయకులు తరలివెళ్లారు. గురువారం మండలంలోని గౌతోజీగూడెం, పాలాట, పోతారం గ్రామాల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.

**◆ బీజేపీలో కొనసాగుతున్న చేరికలు**



నిజాంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యులు, యువకులు, జెడ్పీటీసీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. గురువారం మండల కేంద్రానికి చెందిన తిరుపతి, స్వామి, శశికుమార్, శ్రావణ్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, రాజు పార్టీలో చేరారు. సిద్ధిరాంరెడ్డి, బాబు, ఆముదరాజు, పోచయ్య, బాబు, స్వామి ఉన్నారు.

### ధాన్యం బస్తాల లారీ బోల్తా



కొల్చారం(నర్సాపూర్): ధాన్యం బస్తాలతో వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన బుధవారం అర్ధరాత్రి మండల కేంద్రం శివారులోని మెదక్ నర్సాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. మండలంలోని వెంకట్రావుపేట ఐకేపీ సెంటర్ నుంచి ధాన్యం బస్తాలు లోడ్ చేసుకొని కొల్చారం వస్తున్న లారీ బోల్తాపడడంతో లారీలోని ధాన్యం బస్తాలు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. ఈ ఘటనలో లారీ డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు.

## నిరుపేద కుటుంబానికి అండగా మంత్రి



మంత్రి దామోదరను కలిసిన రాములు, కుటుంబ సభ్యులు

టేక్మాల్(మెదక్): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామానికి చెందిన బేగరి రాములు అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి గురువారం కాంగ్రెస్ నాయకులతో సంగారెడ్డిలోని మంత్రి స్వగృహంలో మృతుడి భార్య, పిల్లలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని భరోసానిచ్చారు. ఇద్దరు చిన్నారుల పేర్ల మీద ఒక్కొక్కరికి రూ.75వేల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ కొరకు రూ.1.50లక్షల నగదును అందించినట్లు నాయకులు తెలిపారు. ఇందులో గ్రామ పార్టీ నాయకులు వినోద్, మహేశ్‌రెడ్డి, విఠల్, గోపాల్, బాలయ్య, అవినాష్, మందిర్, సందీప్, దేవరాజ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్‌జోన్: జిల్లా కోర్టు ప్రాంగణంలో జూన్ 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువగా కేసులను రాజీ చేయించి విజయవంతం చేయాలని లోక్ అదాలత్ గౌరవ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద పేర్కొన్నారు. గురువారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంకు, ఇన్సూరెన్సు స్టాండింగ్ కౌన్సిల్స్, చిట్‌ఫండ్స్ కౌన్సిల్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించేలా న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు, కక్షిదారులు వినియోగించుకుని చిన్నపాటి కేసులను రాజీ కుదుర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు జితేందర్, శ్రీమతి రిటాలాలల్ చంద్‌తో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో మరోసారి బీజేపీయే



ప్రచారం చేస్తున్న ఆలే భాస్కర్

పెద్దశంకరంపేట(మెదక్): కేంద్రంలో మరోసారి బీజేపీకే అధికారం రానుందని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మాజీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల మాటలు నమ్మిమోసపోవద్దని, తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనే సాధ్యమన్నారు. ప్రజలు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు శ్రావణ్, శ్రీహరి, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూములకు రోడ్డు వేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పర్కిబండ గ్రామానికి చెందిన పరంపోగు భూములను సేకరించిన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రోడ్డు వేయాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి రైతులు వినతిపత్రం అందజేశారు. గురువారం ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతుల నుంచి భూములు సేకరించిందని, అప్పుడు అధికారులు పట్టా భూముల వారికి 30 ఫీట్ల రోడ్డును వేస్తామని హామీనిచ్చారన్నారు. కానీ ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఉపయోగకరంగా ఉండేలా రోడ్డును వేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏమ నాగరాజు, తలారి రమేశ్, ఆంజనేయులు, నర్సింలు, శివకుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

- నీలం మధును గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మనోహరాబాద్(తూప్రాన్): రంగాయపల్లిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రేగోడ్(మెదక్): ఇస్త్రీ చేస్తూ ప్రచారం చేస్తున్న నాగేందర్‌రావు కులకర్ణి

కౌడిపల్లి(నర్సాపూర్): కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, బీసీ బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని శేరితండా, కొత్తచెరువు తండాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తు అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. బీసీ బిడ్డ నీలం మధును ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, నాయకులు శివాంజనేయులు, నర్సింహరెడ్డి, బాలాగౌడ్, రఘు, రాజు, కృష్ణనాయక్, ఫారూక్ పాల్గొన్నారు.

**ముప్పారం గ్రామంలో..**

అల్లాదుర్గం(మెదక్): కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని మండల కాంగ్రెస్ నాయకులు సుభాశ్‌రావు, విఠల్ అన్నారు. గురువారం ముప్పారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థిగా సురేశ్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విఠల్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

**ముమ్మరంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం**

రేగోడ్(మెదక్): జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ కుమార్ షెట్కార్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు కులకర్ణి కోరారు. మండల కేంద్రం రేగోడ్‌లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రాజేందర్‌రెడ్డి, రాజేశ్ సుధాకర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

**రెడ్డిపల్లిలో..**

చేగుంట(తూప్రాన్): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లిలో నీలం మధు తరఫున ప్రచారం నిర్వహించారు. మాజీ సహకార సంఘం చైర్మన్ రామారావుతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నవీన్, శ్రీనివాస్, మోహన్ నాయక్, స్టాలిన్, ఆగం, రాజు, పాల్గొన్నారు.

**నీలం మధు గెలుపు ఖాయం**

మనోహరాబాద్(తూప్రాన్): మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణరెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో పలు గ్రామాలతో పాటు, రంగాయపల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు భానుయాదవ్, అశోక్, శ్రీనివాస్, రమేశ్, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో..**

టేక్మాల్(మెదక్): జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ దీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రం టేక్మాల్‌లో చేయి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కిషోర్, మండల కోఆప్షన్ సభ్యులు మజహర్, మాజీ సర్పంచ్ పాపయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాన్‌కిషన్, విద్యాసాగర్, భిక్షపతి, శివమల్లయ్య, కాంతం, పట్నం రాజు, సోలాపురం రాజు, శంకు, ధనంజయ, అంబేస్, తదితరులు పాల్గొన్నారు.

**తూప్రాన్‌లో..**

తూప్రాన్: పట్టణంలోని పలు కాలనీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ నారాయణగుప్తా, శ్రీశైలంగౌడ్, కృష్ణ, రవీందర్ గుప్తా, నాగరాజుగౌడ్, ఉమర్, అనిల్, విజయ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కౌడిపల్లి మండలంలో..**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్, పాంపల్లి, రాయిలాపూర్, తునికి, వెంకట్రావ్‌పేట తదితర గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నాయకులు రాజు, యాదవరెడ్డి, స్వామినాయి, భిక్షపతి, నిజాం, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, రాయగిరి, పాషా ఉన్నారు.

## ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- డీఆర్‌డీఏ జయదేవ్‌ఆర్యా



రాంపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న డీఆర్‌డీఓ జయదేవ్‌ఆర్యా

నంగునూరు(సిద్దిపేట): వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా వెంటనే మిల్లులకు తరలించాలని డీఆర్‌డీఏ జయదేవ్‌ఆర్యా ఆదేశించారు. గురువారం రాంపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలు ఇన్‌చార్జి ఏపీఎం లింగంను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంగునూరులో నర్సరీ, ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలు ట్యాబ్‌లో అప్‌లోడ్ చేసి ఎంతమందికి ధాన్యం డబ్బులు అందాయో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ వేణుగోపాల్, సీసీలు ఉన్నారు.